క్లుప్తంగా

నేడు న్యాయవాద సంఘం ఎన్నికలు

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాద సంఘం కార్యవర్గ పదవులకు గురువారం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి వి.లక్ష్మన తెలిపారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్య దర్శి పదవులకు మాత్రం గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. సుమారు 934 మంది న్యాయవాదులు ఓటు వేయడానికి అర్హత కలిగి ఉన్నారని పేర్కొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

తిరుపతి కల్చరల్: కాకినాడలోని పెద్ద శివాల యంలో పనిచేస్తున్న అర్చకులపై దాడి దాడి చేయడం హేయమైన చర్య అని, నిందితు లను కఠినంగా శిక్షించాలని అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘం చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ జి.విజయభా స్కర్ శర్మ, సంఘం రాష్ట్ర నేత గురుప్రసాద్‌శర్మ, జిల్లా అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బాధిత అర్చకులకు న్యాయం జరిగే వరకు ఆం దోళనలు చేపడతామని హెచ్చరించారు.

పాఠశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ



ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ప్రాంభిస్తున్న శ్రీకన్వెన్షన్ సెంటర్ యాజమాన్యం

తిరుపతి కల్చరల్: కొర్లగుంటలోని డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణన్ నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం శ్రీ కన్వెన్షన్ సెంటర్ యాజమాన్యం బుధవారం ఆర్వో ప్లాంట్‌ను వితరణ చేసింది. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, స్వచ్ఛమైన నీటి అందించాలనే లక్ష్యంతో సుమారు రూ.2 లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. వేసవి సం దర్భంగా విద్యార్థులకు సురక్షితమైన మంచి నీటిని అందించాలనే లక్ష్యంతో ఆర్వో ప్లాం ట్‌ను ఏర్పాటు చేసినట్లు శ్రీ కన్వెన్షన్ సెంటర్ యాజమాన్యం తెలిపింది. వారికి పాఠశాల హెచ్‌ఎం వి.మంగమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

మాదకద్రవ్యాల వినియోగం ప్రాణాంతకం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధ్యాపకులు

తిరుపతి సిటీ: మాదకద్రవ్యాల వినియోగం ప్రాణాంతకమని, దీనిపై యువత అవగాహన కలిగి ఉండాలని ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మనాభం తెలిపారు. ఎస్వీయూ విస్తరణ విద్యాకేంద్రం, మహిళా అధ్య యన కేంద్రం, పాపులేషన్స్ స్టడీస్ అండ్ సోషి యల్ వర్క్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మదకద్రవ్యాల వినియోగం రోజురోజుకూ తీవ్ర మవుతోందని విచారం వ్యక్తం చేశారు. యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా యోగా, క్రీడ లు, ధ్యానం వంటి వాటిపై దృష్టి సారించాలన్నా రు. దురలవాట్లకు దూరంగా ఉండాలని, తద్వారా బంగారు భవిష్యత్తుకు బంగారు బాట లు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు పోటీలను నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. పాస్ ఎన్జీవో సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.మంజుల, డి.సాయి సుజాత, విభాగాధిపతి ప్రొఫెసర్ చంద్రశేఖరయ్య, ప్రొఫెసర్లు రమణ, జగదీశ్వరి, శ్రీలత కిషోర్, పి.సునీత, సునీల్ కుమార్, రీనా, శివప్ప, కోదండ పాల్గొన్నారు.

మూలస్థాన ఎల్లమ్మ హుండీ ఆదాయం రూ.5.68 లక్షలు

చంద్రగిరి: మూలస్థాన ఎల్లమ్మ హుండీలోని కానుకల ద్వారా రూ.5,68,903 ఆదాయం వచ్చినట్లు ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి తెలి పారు. గతేడాది డిసెంబర్ 20వ తేదీ నుంచి మంగళవారం వరకు భక్తులు హుండీలో కాను కలను బుధవారం లెక్కించారు. కార్యక్రమం లో తిరుపతి దేవదాయ శాఖ సీనియర్ అసిస్టెం టు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. అదే విధంగా తిరుపతి రూరల్ మండలం కొత్త చెర్లోప ల్లిలోని ఆంజనేయ స్వామి ఆలయ హుం డీలోని కానుకలను లెక్కించగా రూ.1,21,632 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలి పారు.

జగనన్న పాలనలోనే మహిళల ఆర్థికాభివృద్ధి

- తిరుపతి అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి
- 4వ డివిజన్ మహిళలతో ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న భూమన అబినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ప్రతి అక్కా, చెల్లి సామాజికం గా, ఆర్థికంగా, రాజకీయంగా బాగుంటేనే ఇంటితో పాటు రాష్ట్రం బాగుంటుదన్న ఆలోచన చేసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం తిరుపతి 4వ డివిజన్‌లోని మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయనకు మహిళలు హారతులు పట్టి నీరాజనం పలికారు. జగనన్న అందించిన అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న చేదోడు తదితర సం క్షేమ పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు నిండి నట్లు సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతిలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధిని చూశామని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రుణం తీర్చు కుంటామని చెప్పారు. భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు గంట సమయం ఓటు వేసేందుకు కేటాయిస్తే, నగర ప్రజల సంక్షే మం, అభివృద్ధి కోసం ఐదేళ్లు బాధ్యతగా పనిచే స్తానన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్‌గా నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. 20 ఏళ్లలో ఎవరికీ సాధ్యం కాని పనులను చేసి చూపిం చినట్లు వివరించారు. 22 మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతి నగరంలోని రహదారులు స్వర్గధామంగా మారాయని సగర్వంగా చెప్పారు. ప్రతి రహదారికీ మహనీయులను గుర్తు చేస్తూ వారి పేర్లను పెట్టి నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. నగర ప్రజలు కలలో కూడా ఊహించని విధంగా తిరుపతిని అభివృద్ధి చేశాకే ప్రజల వద్దకు ధైర్యంగా వచ్చి ఓట్లు అడుగు తున్నానన్నారు. అందరూ ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు వేస్తే అవిచేస్తాం, ఇవి చేస్తామంటూ గొప్పలు చెప్పి.. ఎన్నికలు ముగిసిన తర్వాత మరిచి పోతుంటారని పేర్కొన్నారు. మాట చెప్పి మరిచి పోయే తత్వం భూమన కుటుంబానికి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో తనకు మద్దతుగా ఉండి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం కావాలి



మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పేదలకు చేసిన మేలు ఏ రాజకీయ నాయకుడూ చేయలేదని, వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కోరారు. ఆయన బుధవారం తిరుపతి 35వ డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశ మయ్యారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపిం చుకుని జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సైనికుల్లా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాము చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు అన్ని రకాలుగా జగనన్న పాలనలోనే మేలు జరిగిందని, ప్రజలు సైతం జగనన్న వైపే ఉన్నారన్నారు. తిరుపతి ఎమ్మెల్యే సీటును అత్య ధిక మెజారిటీతో గెలిపించుకుని జగనన్నకు కానుకగా అందజేద్దామన్నారు. అందు కోసం పార్టీ శ్రేణులు రెండు నెలలు పాటు రాత్రింబవళ్లు శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో 35వ డివి జన్ అధ్యక్షుడు దినేష్‌రాయల్, నాయకులు చం దురాయల్, కిషోర్‌రెడ్డి, ఎస్‌కే నాయుడు, మునిల క్ష్మి, పద్మ, మణికంఠ, శంకర్ పాల్గొన్నారు.





ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మహిళలు, భూమన అభినయ్‌రెడ్డితో సెల్ఫీలు తీసుకుంటున్న మహిళలు

వైఎస్సార్ సీపీలోనే బీసీలకు సముచిత స్థానం



మాట్లాడుతున్న మేయర్ డాక్టర్ శిరీష

- ఆదరించిన పార్టీపై అభాండాలు తగదు
- అన్నా రామచంద్రయ్యపై యాదవ నేతల ధ్వజం

తిరుపతి కల్చరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో బీసీ సామాజిక వర్గానికి సముచిత స్థానం లభించిందని తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్ సీపీ నేతలు కట్టా గోపీయాదవ్, వాసు యాదవ్, శరత్ యాదవ్ తెలిపారు. వారు బుధవారం ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభు త్వంపై అన్నా రామచంద్రయ్య చేసిన వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓట్ల కేసం వాడుకుని కరివేపాకులా తీసి పారేసినట్లు తెలిపారు. మొదటి సారి బీసీలకు సముచిత స్థానం కల్పించి ఆదరించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఇదే తర హాలో భూమన కుటుంబం బీసీలను ఆదరించి వారి అభ్యున్నతికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. తిరుపతి కార్పొరేషన్ మేయర్ ఓసీ స్థానమైనప్పటికీ ఇచ్చిన మాట మేరకు బీసీ మహిళకు తొలి కార్పొరే షన్ మేయర్‌గా అవకాశం కల్పించినట్లు గుర్తు చేశారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా ఇచ్చిన మాట నిలబె ట్టుకున్న భూమన కుటుంబానికి రుణపడి ఉం టామన్నారు. డెప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కలిసి సమష్టి కృ షితో తిరుపతిలో పలు అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. మేయర్‌ను అగౌరవ పరుస్తున్నారని అన్నా రామచంద్రయ్య మాట్లాడడం విడ్డూరమ న్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గతంలో 19 మంది మహిళలకు అవకాశం కల్పిం చిందని, ప్రస్తుతం 24 మందికి రాజకీయ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. తిరుమల వైఎ స్సార్ సీపీ యాదవ నేత శరత్‌యాదవ్ మాట్లా డుతూ యాదవులను అక్కున చేర్చుకుని తమతో సమాన స్థితిలో నిలిపే ప్రయత్నం చేస్తున్న నాయ కుడు భూమన కరుణాకరరెడ్డి అని స్పష్టం చేశారు. భూమన కరుణాకరరెడ్డి 2017లో పీడీ యాక్ట్ నుంచి కాపాడి రాజకీయ భిక్ష పెట్టిన విషయాన్ని అన్నా రామచంద్రయ్య విస్మరించి తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. తన స్వలాభం ప్రభుత్వంపైనా, భూమన కుటుంబంపైనా విమ ర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో తులసీ యాదవ్ గీతా యాదవ్, అరుణ్ యాదవ్, మోహన్‌కృష్ణ యాదవ్, కార్పొరే టర్ ఉమా అజయ్ పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న తిరుపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితి సింగ్

తిరుపతి తుడా: తిరుపతి నియోజకవర్గంలోని సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఆదేశించారు. ఆమె బుధవారం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డీఎస్పీ, సీఐలు, ఎస్‌ఐలతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ గతంలో గొడవలు, ఇతర సంఘటనలు జరిగిన కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ బూతును తనిఖీ చేసి ఎంతమంది సిబ్బందిని నియమించాలి, ఏయే స్థానాల్లో విధులు కేటాయించాలి అనే విష యాలపై నివేదికను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ రోజు ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సమావేశంలో డీఎస్పీ సురేంద్రనాథ్‌రెడ్డి, అదనపు రిటర్నింగ్ అధికారి, అద నపు కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి, అదనపు రిటర్నింగ్ అధికారులు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

పరామర్శ



చంద్రగిరి: తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బుధ వారం ఎ.రంగంపేట పంచాయతీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తండ్రి రాజారెడ్డిని పరామర్శిం చారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసు కున్న మోహిత్‌రెడ్డి ఎ.రంగంపేటలోని వారి నివాసం వద్దకు చేరుకున్నారు. రాజారెడ్డిని ఆప్యా యంగా పలకరించారు. మేమంతా ఉన్నామని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మోహిత్ రెడ్డి వెంట డివిజన్ అధ్యక్షుడు బోస్ చం ద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీశ్రీ కళావేదిక తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా అరవ జయపాల్



అరవ జయపాల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తదితరులు

తిరుపతి తుడా: శ్రీశ్రీ కళావేదిక తిరుపతి జిల్లా శాఖ అధ్యక్షుడిగా అరవ జయపాల్ ఎంపికయ్యారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎం పిక చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు మాట్లా డుతూ జిల్లా శాఖ నూతన అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సీనియర్ కవి అరవ జయపా ల్‌ను నియమించామన్నారు. ఆయన రెండేళ్లుగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వుంటూ తనదైన శైలిలో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కవయిత్రి, అధ్యాపకురాలు ధనాశి ఉషారాణి, గౌరవ సలహాదారుగా సాకం నాగరాజు, గౌరవాధ్యక్షులుగా వీఆర్. రాసాని, రోజారమణి, ఎస్.విశ్వనాథరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులుగా పూతలపట్టు అంజయ్య, సం గీతం సుబ్రమణ్యంను ఎంపిక చేసినట్లు పేర్కొ న్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా రాళ్లపల్లి రజని, జి. సుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శులుగా మహేశ్వరి, మందలపు నటరాజ్, టి.గుణశేఖర్, మహిళా కార్య దర్శులుగా బెజవాడ నాగమణి, హేమమాలిని, రుక్మిణీరెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యునిగా రంద్రాసి రుద్రను నియమించామన్నారు.

కోదండరాముడి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న జేఈవో వీరబ్రహ్మం

తిరుపతి(అలిపిరి): తిరుపతిలోని కోదండరామ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశిం చారు. ఆయన బుధవారం బ్రహ్మోత్సవాల ఏర్పా ట్లపై కోదండరామస్వామి ఆలయంలో అన్ని విభా గాధిపతులతో సమీక్షించారు. ఆయన మాట్లా డుతూ ఏప్రిల్ 4న అంకురార్పణతో బ్రహ్మో త్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 5న ధ్వజారోహణం, 9న గరుడ సేవ జరుగుతాయ న్నారు. ఉగాది పండుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. 10న హనుమంత వాహనం, 13న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. 17 నుంచి 19వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, 21 నుంచి 23 వరకు తెప్పోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ నేపథ్యంలో ఆకట్టుకునేలా ఆలయంలో పెయింటింగ్స్, రంగవల్లులు తీర్చది ద్దాలని సూచించారు. రథోత్సవం కోసం రథాన్ని, వాహన సేవల కోసం వాహనాలు, తండ్ల పటిష్ట తను తనిఖీ చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామివారి వాహనసేవల ముందు భజనలు, కోలాటాలు, కళాబృందాల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతా లలో విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టాలన్నారు. భక్తులు రామకోటి రాసేందుకు వీలుగా పుస్తకాలు అందించాలన్నారు. స్థానిక పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్త కుండా చూడాలని తెలిపారు. సమావేశంలో డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, శాం తి, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రా మింగ్ ఆఫీసర్ రాజగోపాల్, ఈఈ వేణుగోపాల్, వీజీవో బాలిరెడ్డి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ, అధ్యాపకులు

తిరుపతి సిటీ: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని వీసీ వి.శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఎస్వీయూ ఇం జినీరింగ్ కళాశాలలోని సమావేశమందిరంలో బుధవారం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్ ఎక్స్‌ప్లోర్–2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవాలంటే మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు నూతన పోకడలు, ఆధునిక పరిజ్ఞానం, పరిశోధనలపై దృ ష్టి సారించాలన్నారు. పట్టుదలతో నిరంతర అధ్య యనం చేస్తే సాధించలేనిది లేదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్‌వీఎస్ సత్యనారాయణ మాట్లా డుతూ విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికితీ యడం, వారిలో నైపుణ్యాన్ని పెంపొందించడమే ఎమ్ ఎక్స్‌ప్లోర్ కార్యక్రమాల ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దామోద ర్‌రెడ్డి, విభాగాధిపతి దివాకర్‌రెడ్డి, కన్వీనర్ హేమ, అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతిని భావితరాలకు అందించడమే ధ్యేయం



కళాకారులను సత్కరిస్తున్న రంగస్థలి ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: దేశ సంస్కృతి, సంప్రదాయా లను భావితరాలకు అందించే కళా వేదిక రంగస్థలి అని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీ నాథ్‌రెడ్డి తెలిపారు. రాయలసీమ రంగస్థలి ఆధ్వ ర్యంలో బుధవారం ప్రపంచ రంగస్థలి దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటక రంగంలో రాణిస్తున్న కళాకారులు వెంక టయ్య, కోటేశ్వరరావును సత్కరించారు. ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను కళల రూపంలో కళాకారులు రంగస్థలం వేదికగా ప్రదర్శ నలు చేస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్నారని తెలిపారు. భావ వ్యక్తీకరణకు, కళా ప్రదర్శనకు, కళాపోషణకు రంగస్థలం ఒక వేదికన్నారు. కార్యక్ర మంలో కళాకారులు కేఎస్.రాజా, కేశవులు, కొత్త పల్లి శంకర్, నాథమునిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, సురేష్ స్వామి పాల్గొన్నారు.

ఓటుకు సమాయత్తం

- పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్న అధికారులు
- ఓటు హక్కు వినియోగించుకుంటామంటున్న యవత



ఓటును సద్వినియోగం చేసుకోవాలంటూ డీఆర్‌డీఏ నేతృత్వంలో అవగాహన ర్యాలీ(ఫైల్)

తిరుపతి అర్బన్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అధి కార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఇం దులో భాగంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా యువత పోలిం గ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా చూస్తోంది. సాధారణంగా సార్వత్రిక ఎన్నికల్లో రూరల్ ప్రాంతాల్లో 70–80 శాతం, అర్బన్ ప్రాం తాల్లో 50–60 శాతానికి మించి పోలింగ్ నమో దుకావడం లేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో అధికా రులు కళాశాలల్లో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు ఈవీఎంలలో ఓటు ఎలా వేయాలో ఆర్డీవోలు, కలె క్టర్ కార్యాలయాల్లో ప్రదర్శన ఇస్తున్నారు. జిల్లాలో 2024 మార్చి 16 వరకు ఓటు కోసం పేర్లు నమోదు చేసుకున్న వారు 17,94,733 మంది ఉన్నారు. వారు ఓటు వేసేందుకు 2,136 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఓటును సద్వినియోగం చేసుకుంటాం



నేను కొత్తగా ఓటు హక్కు పొం దాను. నా ఓటును నేను సద్వి నియోగం చేసుకుంటా. ఓటు ప్రాధాన్యతను మా కుటుంబ సభ్యులతో పాటు చుట్టుప క్కల వారికి వివరించి ఓటు వేసేలా చూస్తా. ప్రతి ఒక్కరూ ఓటు వేసి మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే దేశం మరింత అభివృ ద్ధి పథంలో దూసుకుపోతుంది.

–పి.శృతి, డిగ్రీ విద్యార్థిని

ఓటు శాతం పెంచాల్సిందే...



ఐదేళ్లకొకసారి ఓటు వేసే అవకాశం వస్తుంది. ఓటు వేయడం ద్వారా దేశం, రాష్ట్రం కోసం పనిచేసే ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవచ్చు. నేను స్థానికంగా అందరికీ అందుబా టులో ఉంటూ, కరోనాలో ప్రజలకు సేవ చేసిన నేతకు ఓటు వేయాలని నిర్ణయించుకున్నా. తొలిసారి వచ్చిన ఓటును వదులుకోను.

–పి.జ్యోతి, డిగ్రీ విద్యార్థిని

మే 13 కోసం ఎదురుచూస్తున్నా



నాకు కొత్తగా ఓటు హక్కు వచ్చింది. ఓటు వేయడానికి మే 13వ తేదీ కోసం ఎదురు చూస్తున్నా. ఎన్నికల తర్వాత పార్టీలను చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలను అందించే నాయకుడు కావాలని నిర్ణయించు కున్నా. అవినీతికి అవకాశం ఇవ్వకుండా అందరినీ సమానంగా చూసే నేతలను ఎన్నుకుంటే అభివృద్ధి ఉంటుందని భావిస్తున్నా. –డి.వేణు మాధవ్‌రెడ్డి

మేము సైతం సిద్ధం

- మోహిత్ రెడ్డి గెలుపునకు సైనికుల్లా పనిచేస్తాం
- తిరుచానూరులో చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ స్వాగతం



ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: 'జగనన్న ప్రభుత్వం మాకు ఎంతో మేలు చేసింది.. ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో గౌరవం కల్పించింది.. విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకువచ్చి కార్పొరేట్ తరహాలో విద్యను అందించింది.. సంక్షేమ పథకాలతో మా జీవితాల్లో వెలుగులు నింపింది. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అడగకుండానే ఎన్నో సేవలు చేశారు. సీఎం జగనన్న, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రె డ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం.. ఎన్నికల్లో మేము సైతం మీ వెంట నడుస్తాం' అని తిరుచా నూరు వాసులు తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్క ర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి బుధవారం సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరు పం చాయతీలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఆమెకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి నియోజకవర్గం లో సీఎం జగనన్న హయాంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్‌గా మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి పను లను వివరించారు. వారు పొందిన లబ్ధిని, సంక్షేమ పథకాలను వివరించారు. చేసిన మేలును గుర్తుం చుకుని ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పలువురు మహిళలు మాట్లాడుతూ జగ నన్న పాలనలో జరిగిన మేలును, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన సాయాన్ని మరువలేమని తెలిపారు.

తండ్రికి తగ్గ తనయుడిగా అభివృద్ధిపై దృష్టి


సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధురెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభివృద్ధిపై దృష్టి సారించారని తెలిపారు. ఆమె మాట్లాడుతూ గడిచిన నలభై ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డికే దక్కుతుందన్నారు.

క్లుప్తంగా

మహా నందీశ్వర సహిత నాగదేవతల ప్రతిష్ట


గుడిమిట్ట సిద్ధేశ్వర స్వామి

భాకరాపేట : ఎర్రావారిపాళెం మండలం నెరబైలు పంచాయతీ శివపురంలో ఉన్న పురాతన ఆలయంలో మహా నందీశ్వర సహిత నాగదేవతల విగ్రహాల ప్రతిష్ట, కుంభాభిషేకాన్ని బుధవారం శాస్త్రోక్తంగా చేపట్టారు. స్వయంభువు గుడిమిట్ట సిద్ధేశ్వర స్వామి ఆలయానికి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ధర్మకర్తలు కావలి కృష్ణమూర్తినాయుడు, ఆవుల సాలమ్మ, నెరబైలు వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీటీసీ శివకుమార్‌నాయుడు సంకల్పించారు. ఈ క్రమంలో మహా నందీశ్వర సహిత నాగదేవతల విగ్రహాలను ప్రతిష్టించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.


మహా నందీశ్వర స్వామి

మూలస్థాన ఎల్లమ్మ హుండీ ఆదాయం రూ.5.68 లక్షలు

చంద్రగిరి: గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ హుండీలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.5,68,903 ఆదాయం వచ్చినట్టు ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి తెలిపారు. గతేడాది డిసెంబర్ 20వ తేదీ నుంచి మంగళవారం వరకు (97 రోజులు) భక్తులు హుండీలో కానుకలను బుధవారం లెక్కించారు. ఆయన మాట్లాడుతూ రూ.5,68,903 వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి దేవదాయ శాఖ సీనియర్ అసిస్టెంటు దుర్గాప్రసాద్, రెవెన్యూ, పోలీసు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా తిరుపతి రూరల్ మండలం కొత్త చెర్లోపల్లిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయ హుండీలోని కానుకలను లెక్కించగా రూ.1,21,632 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

వికలాంగుల సంక్షేమానికి కృషి


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మణికంఠ

చంద్రగిరి: వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నట్టు మునీశ్వర స్వామి డిజేబుల్ హెల్పర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మణికంఠ తెలిపారు. స్థానిక కొత్తపేట, భారతినగర్‌లో ఏర్పాటు చేసిన మునీశ్వర స్వామి డిజేబుల్ హెల్పర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మణికంఠ, చైర్మన్ ఉషారాణి, కార్యదర్శి పూజ, కమిటీ సభ్యులు యమున పాల్గొన్నారు. బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

బహిరంగ వేలం పాటలు వాయిదా

చంద్రగిరి: మండల కేంద్రమైన చంద్రగిరి పంచాయతీకి చెందిన టూరిస్టు బస్టాండ్, దినసరి మార్కెట్, వారపు సంత, పంచాయతీ కాంప్లెక్స్ గదుల వేలం పాటలను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వేలం పాటలను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి వేలం పాటల వివరాలను తెలియజేస్తామని పేర్కొన్నారు.

అమ్మవారి సేవలో తెలంగాణ గవర్నర్


ఆలయం ఎదుట తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

చంద్రగిరి(తిరుచానూరు) : తిరుచానూరు పద్మావతి అమ్మవారిని బుధవారం జార్ఖండ్, పాండిచ్చేరి, తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఆయన అమ్మవారి కుంకుమార్చన సేవలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించగా అధికారులు తీర్థ ప్రసాదాలతో సత్కరించారు.

మేము సైతం సిద్ధం

- మోహిత్ రెడ్డి గెలుపునకు సైనికుల్లా పనిచేస్తాం
- తిరుచానూరులో చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ స్వాగతం


చెవిరెడ్డి లక్ష్మి, మధురెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న మహిళలు

చంద్రగిరి: 'జగనన్న ప్రభుత్వం మాకు ఎంతో మేలు చేసింది.. ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో గౌరవం కల్పించింది.. విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకువచ్చి కార్పొరేట్ తరహాలో విద్యను అందించింది.. సంక్షేమ పథకాలతో మా జీవితాల్లో వెలుగులు నింపింది. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అడగకుండానే ఎన్నో సేవలు చేశారు. సీఎం జగనన్న, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం.. ఎన్నికల్లో మేము సైతం మీ వెంట నడుస్తాం' అని తిరుచానూరు వాసులు తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి బుధవారం సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరు పంచాయతీలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమెకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి నియోజకవర్గంలో సీఎం జగనన్న హయాంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్‌గా మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వారు పొందిన లబ్ధిని, సంక్షేమ పథకాలను వివరించారు. చేసిన మేలును గుర్తుంచుకుని ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తన బిడ్డను నిండు మనస్సుతో ఆదరించాలని, ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండి ఆదుకుంటారని విజ్ఞప్తి చేశారు. పలువురు మహిళలు మాట్లాడుతూ జగనన్న పాలనలో జరిగిన మేలును, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన సాయాన్ని మరువలేమని తెలిపారు. ఆయన బిడ్డను తమ బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు.

తండ్రికి తగ్గ తనయుడిగా అభివృద్ధిపై దృష్టి

సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధురెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభివృద్ధిపై దృష్టి సారించారని తెలిపారు. ఆమె చెవిరెడ్డి లక్ష్మి నిర్వహిస్తున్న మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి మహిళలు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఆమె మాట్లాడుతూ గడిచిన నలభై ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డికే దక్కుతుందన్నారు. తుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రతి పల్లెకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలుపుకోవడానికి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యశోద, పరాశరేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, శంకర్, మునీంద్ర, లోకేష్ రెడ్డి, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని చిరువ్యాపారిని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, అభివృద్ధికి పట్టం కట్టాలని స్థానికులను కోరుతున్న చెవిరెడ్డి లక్ష్మి

హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగన్


చిట్టేచెర్ల పంచాయతీ బోడిరెడ్డిగారిపల్లె పల్లెబాటలో చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట : 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి తెలిపారు. వారు బుధవారం చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్ల, దీన్‌దార్లపల్లె పంచాయతీల్లో పల్లెబాట చేపట్టారు. వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. హారతులు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. వారు ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి గురించి వివరించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతహామీని అమలు చేసిన ముఖ్యమంత్రి జగనన్న తిరిగి సీఎం అయితేనే ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మరింత అభివృద్ధిని మనం చూడవచ్చన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వరూప, పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, సీతాపతి, చంద్రగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, సర్పంచ్ సాధిక్, షాబాద్, ప్రతాప్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దీన్‌దార్లపల్లె పంచాయతీలో ఓట్లను అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ, అధ్యాపకులు

తిరుపతి సిటీ: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని వీసీ వి.శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలోని సమావేశమందిరంలో బుధవారం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్ ఎక్స్‌ప్లోర్-2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవాలంటే మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు నూతన పోకడలు, ఆధునిక పరిజ్ఞానం, పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. పట్టుదలతో నిరంతర అధ్యయనం చేస్తే సాధించలేనిది లేదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్‌వీఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికితీయడం, వారిలో నైపుణ్యాన్ని పెంపొందించడమే ఎమ్ ఎక్స్‌ప్లోర్ కార్యక్రమాల ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దామోదర్‌రెడ్డి, విభాగాధిపతి దివాకర్‌రెడ్డి, కన్వీనర్ హేమ, అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు పాల్గొన్నారు.

నేడు న్యాయవాద సంఘం ఎన్నికలు

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాద సంఘం కార్యవర్గ పదవులకు గురువారం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి వి.లక్ష్మన తెలిపారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు మాత్రం గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. సుమారు 934 మంది న్యాయవాదులు ఓటు వేయడానికి అర్హత కలిగి ఉన్నారని పేర్కొన్నారు.

సీజేఐకి సాదర వీడ్కోలు


విమానాశ్రయంలో చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌కు వీడ్కోలు పలుకుతున్న అధికారులు

రేణిగుంట: భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ వై.చంద్రచూడ్‌కు బుధవారం రేణిగుంట విమానాశ్రయంలో సాదర వీడ్కోలు లభించింది. తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన అనంతరం ఆయన రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోగా, అక్కడ ఆయనకు సుప్రీం కోర్టు రిజిస్ట్రార్ రాకేష్‌కుమార్, అతుల్‌కులకర్ణి, ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణ్ రావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి జస్టిస్ భీమ్‌రావు, తిరుపతి 3వ అదనపు జడ్జి జస్టిస్ ఎం.గుర్నాథ్, ప్రోటోకాల్ జడ్జి కోటేశ్వరరావు, ప్రోటోకాల్ ఎస్‌డీసీ భాస్కర్‌నాయుడు, శ్రీకాళహస్తి ఆర్‌డీవో రవిశంకర్‌రెడ్డి తదితరులు సాదర వీడ్కోలు పలికారు.

ఇద్దరు ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు

- 9 బైక్‌ల స్వాధీనం


స్వాధీనం చేసుకున్న వాహనాలు, నిందితులను చూపుతున్న తిరుచానూరు పోలీసులు

చంద్రగిరి(తిరుచానూరు): ఇద్దరు ద్విచక్ర వాహనాల దొంగలను అరెస్టు చేసినట్టు తిరుచానూరు సీఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వారి నుంచి 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. ఆయన బుధవారం రాత్రి విలేకరులతో మాట్లాడారు. తిరుచానూరు పోలీసు స్టేషన్ పరిధిలోని చైతన్యపురం వద్ద ఎస్ఐ జగన్నాథ రెడ్డి, సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టినట్టు తెలిపారు. తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి పంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన షేక్ సంపత్ అలియాస్ బాష, హరీష్ ద్విచక్ర వాహనంలో తిరుచానూరు వైపు వస్తూ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. వారిని అదుపులోకి తీసుకుని వాహన రికార్డుల గురించి విచారించగా, వారు నడుపుతున్న బజాజ్ పల్సర్ తిరుచానూరు పీఎస్‌లో చోరీకి గురైనట్లు పోలీసులు గుర్తించారని తెలిపారు. వారిని పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించడంతో ద్విచక్ర వాహనాలను చోరీ చేసి విక్రయిస్తున్నట్లు తేలిందని వివరించారు. ఇది వరకు షేక్ సంపత్‌పై 20 కేసులు ఉన్నట్టు తెలిపారు. ఇద్దరు నిందితులు శ్రీకాళహస్తి, ఎమ్మార్‌పల్లి, అలిపిరి, తిరుచానూరు పోలీసు స్టేషన్ల పరిధిలో 10 ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు గుర్తించామన్నారు. నిందితుల సమాచారంతో ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. వాహనాల విలువ సుమారు రూ.15 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మాదకద్రవ్యాల వినియోగం ప్రాణాంతకం

తిరుపతి సిటీ: మాదకద్రవ్యాల వినియోగం ప్రాణాంతకమని, దీనిపై యువత అవగాహన కలిగి ఉండాలని ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మనాభం తెలిపారు. ఎస్వీయూ విస్తరణ విద్యాకేంద్రం, మహిళా అధ్యయన కేంద్రం, పాపులేషన్స్ స్టడీస్ అండ్ సోషియల్ వర్క్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మదకద్రవ్యాల వినియోగం రోజురోజుకూ తీవ్రమవుతోందని విచారం వ్యక్తం చేశారు. యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా యోగా, క్రీడలు, ధ్యానం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని, తద్వారా బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పాస్ ఎన్జీవో సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.మంజుల, ప్రొఫెసర్ డి.సాయి సుజాత, విభాగాధిపతి ప్రొఫెసర్ చంద్రశేఖరయ్య, ప్రొఫెసర్లు రమణ, జగదీశ్వరి, శ్రీలత కిషోర్, పి.సునీత, సునీల్‌కుమార్, రీనా, శివప్ప, కోదండ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పరామర్శ


రాజారెడ్డిను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి: తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బుధవారం ఎ.రంగంపేట పంచాయతీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తండ్రి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజారెడ్డిని పరామర్శించారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మోహిత్‌రెడ్డి ఎ.రంగంపేటలోని వారి నివాసం వద్దకు చేరుకున్నారు. రాజారెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. మేమంతా ఉన్నామని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మోహిత్ రెడ్డి వెంట డివిజన్ అధ్యక్షుడు బోస్ చంద్రారెడ్డి ఉన్నారు.

పట్టువస్త్రాల సమర్పణ


పట్టువస్త్రాలు తీసుకువెళుతున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని పుల్లమనాయుడుకండ్రిగలో నిర్మించిన వరసిద్ధి వినాయకస్వామి ఆలయ కుంభాభిషేకాన్ని ఘనంగా నిర్వమిస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి బుధవారం పట్టువస్త్రాలు సమర్పించారు. తుమ్మలగుంట కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలు తీసుకువచ్చిన హర్షిత్‌రెడ్డికి గ్రామస్తులు సాదర స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సర్పంచులు గోవర్ధన్, హిమాల్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేష్, గ్రామస్తులు చిరంజీవి, గజేంద్ర, రాజు, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.


ఆలయ పూజారికి పట్టువస్త్రాలు అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

ఓటు హక్కు వినియోగం మన బాధ్యత



పాకాల : ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పాకాల : ఓటు హక్కును వినియోగించుకోవడం మన బాధ్యత అని తహసీల్దార్ వాణిశ్రీ తెలిపారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఓటు హక్కు వినియోగంపై స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో మానహారం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు అభ్యున్నతి సాధించాలన్నా మంచి నాయకులను ఎన్నుకునే అవకాశం ఓటు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రబాబు, సీఐ రాజగోపాల్, డీటీ మోహన్, ప్రిన్సిపాల్ మొహిద్దీన్‌బాషా, జూనియర్ అసిస్టెంట్ పవన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు ఓటు హక్కు వినియోగంపై బైక్ ర్యాలీ

చంద్రగిరి: పట్టణంలో గురువారం ఓటు హక్కు వినియోగంతో పాటు ఓటర్ల ప్రత్యక్ష పాత్రపై అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వీవీ సూర్యసాయి తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం 4.30 గంటలకు స్థానిక కొత్తపేట ఉగ్రప్రత్యంగిరా అమ్మవారి ఆలయం నుంచి చంద్రగిరి కోట వరకు ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

కోదండరాముడి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష


అధికారులతో సమీక్షిస్తున్న జేఈవో వీరబ్రహ్మం

తిరుపతి(అలిపిరి): తిరుపతిలోని కోదండరామ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కోదండరామస్వామి ఆలయంలో అన్ని విభాగాధిపతులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 4న అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 5న ధ్వజారోహణం, 9న గరుడ సేవ జరుగుతాయన్నారు. ఉగాది పండుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. 10న హనుమంత వాహనం, 13న చక్ర స్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. 17 నుంచి 19వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, 21 నుంచి 23 వరకు తెప్పోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ నేపథ్యంలో ఆకట్టుకునేలా ఆలయంలో పెయింటింగ్స్, రంగవల్లులు తీర్చదిద్దాలని సూచించారు. రథోత్సవం కోసం రథాన్ని, వాహన సేవల కోసం వాహనాలు, తండ్ల పటిష్టతను తనిఖీ చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామివారి వాహనసేవల ముందు భజనలు, కోలాటాలు, కళాబృందాల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, శాంతి, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామింగ్ ఆఫీసర్ రాజగోపాల్, ఈఈ వేణుగోపాల్, వీజీవో బాలిరెడ్డి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

తిరుపతి తుడా: తిరుపతి నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఆదేశించారు. ఆమె బుధవారం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ గతంలో గొడవలు, ఇతర సంఘటనలు జరిగిన కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ బూతును తనిఖీ చేసి ఎంతమంది సిబ్బందిని నియమించాలి, ఏయే స్థానాల్లో విధులు కేటాయించాలి అనే విషయాలపై నివేదికను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ రోజు ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సమావేశంలో డీఎస్పీ సురేంద్రనాథ్‌రెడ్డి, అదనపు రిటర్నింగ్ అధికారి, అదనపు కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి, అదనపు రిటర్నింగ్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.